మొలగొలుకులపై అవిశ్వాస తీర్మానం

# మొలగొలుకుల్నిసరే పదవీభ్రష్టం చేస్తాం-
## మరి దానిస్థానే ఎన్నుకోవల్సిన వరిరకాలు?
### ఇటీవలి కొన్ని పరిశోధనలు-కొందరు రైతుల అనుభవాలు

జిల్లాలో ఒంటరిగా పంట దిగుబడినిమరీ తగ్గుముఖంపట్టూ, సంవత్సరంలో ఆరేడు నెలలకాలాన్ని మింగేస్తున్న మొలగొలుకుల్ని బోడ్ దాల్ చేసి దానిస్థానే తక్కువ కాలపు వరిరకాలువేసి సంవత్సరానికి రెండు-మూడు పంటల్ని పండించేదానికి అవకాశాలు చూడాలని, మార్గాన్వేషణ చేయాలని అన్నాము.

వరి వ్యవసాయంలో ప్రపంచంలో కెల్లా అగ్రస్థానంలో వున్నందుకుంటున్న జపాన్ కృషికుల అనుభవం ఏమిటోకూడా కాస్త పరిశీలన చేయడంలో తప్పులేదను కుంటాను. జపానువారు మన మాదిరిగా ఆరునెల్ల పైరుపెట్టుకుని వెల్లంకొట్టిన రాళ్ల లాగ వుండిపోలేదు. వాతావరణ వైపరీత్యాలతో దీకొంటూ నానిరకంనేల్ని అధునాతన పద్ధతులతో సస్యశ్యామలం చేస్తున్నారు.

మనదేశంలోని జపాను దౌత్య కార్యాలయంలో రెండో సెక్రటరీగావుండిన శ్రీ. మికిగారు అమధ్య యిట్లా పేర్కొన్నారు:

"The utilization of land is intensified through crop rotation whithin a year and intro. duction of more productive plants, especially in the suburbs of Koyoto and Osaka, where there are famous farming areas which produce seven crops in a single year."

**శ్రీ అల్తూరు**
**కోటారెడ్డి** బి. ఎసిసి.

జపానులో కొన్నిచోట్ల ఏడాదిలో వొకే చేలో ఏడురకాలపైర్ల మార్పిడి చేస్తున్నారంటే, యిక్కడమనం ఏటా ఒకపైరు పండితేచాలుననుకుంటూ తృప్తిపడే అల్ప సంతుష్టులుగా తయారవుతూ, యీ వొక్క దఫా పైరునుకూడా పండించుకొనేదానికి చచ్చి దుగ్గడౌతున్నామంటే యిక మన మెన్నాళ్లకు బాగుపడ్తామోకదా?

మన అభివృద్ధికి కీలకమంతాకూడా- మొలగొలుకులను తొలగించి వాటి స్థానే మన వాతావరణాన్ని, మన పొలాల ఎదుర్కోవల్సివస్తున్న ప్రత్యేక సమస్యల్ని దృష్టిలో పెట్టుకుని-ఎక్కువ దిగుబడినిచ్చే తక్కువకాలపు వరిపైర్లను సృష్టించడానికి మన వరి పరిశోధకులుచేసేకృషిపైన ఆధారపడి వుంటుంది.

ఇట్లాంటి ఎక్కువ దిగుబడియిచ్చే తక్కువ కాలపు వరిరకాలు (high yielding and short duration crops) యిటీవల కొన్ని ప్రచారంలోకి రాగావచ్చాయి. వేసతులున్నవారు రోహిణీ కార్తెలో (మే మాసంలో) వీ ఫిల్లరు పొయింటుక్రిందనో లేక వీటకాల్వ క్రిందనో నారు పోసుకు[illegible]టుకున్నా వరే లేదా వ[illegible]రు ఎవరికీన్ని మొలగొలుకుల ర[illegible] నీ[illegible]వదిలినప్పుడు నెలతక్కువ పైర్లు నాటుకున్నాకూడా దివ్యంగా రెండు పుట్లు డెంకా బజాయింది పండుతాయి, తోకాలేదు. ఈ అదునులో టి. కె. ఎం-6 వెల్చితే నెల్లూరు కూర్పులాటు రైతుల బలవర్తారు; దొంగనెంబర్లు వేయసాగారు. జిల్లారైతులు కొత్తనెత్తురు పెట్టారు. వీటి అదుగున ఎవరికితోచిన రకం వారు వేసుకుని వొకమోస్తరు ఫలసాయం తీస్తున్నారు. ఇదిచాలదు. మంచుకు, చలికి తట్టుకోగలిగి; అందరికీఅనువైన దుగ్గదరా పండేరకాల్ని మనం ఎన్నుకోవల్సి వుంటుంది. బాడవచేలల్లో (మునక చేలల్లో) రెండోదఫాపైరు యిరకాటమవుతున్నది.

మొలగొలుకులను పదవీభ్రష్టంచేయడం పెద్దసమస్యకాదు. దానిస్థానే సంవత్సరానికి రెండుమూడు రకాలపైర్లు పండించాలి- రోహిణీకార్తెలోకానీ, పునర్వసు కార్తెలోకానీ వేసే తక్కువకాలపు పైర్ల అదునులో మళ్ళీవేసేదానికి ఏరకం పైరు వెయ్యాలి? బాడవచేలు గతేమిటి- ఇవి కొందరు రైతుల నెదుర్కొంటున్న కొన్ని సమస్యలు.

— తరువాత 10 వ పేజీలో

# ఐ. ఆర్ -8: దేవతలవరి!
## -'టైమ్' పత్రికలో కథనం

ఐ. ఆర్-8 ను గూర్చి మనవారిలో కొంతతెల్సి, కొంతతెలియకా నానారకాల అభిప్రాయాలు ప్రచారమవుతున్న యీ దశలో - ఈ వరిరకంగూర్చి విదేశస్తుల భావాలేమిటో తెల్సుకోవడంలో తప్పు లేదుగదా.

దేవతలవరి- Rice of the gods- అని పేర్కొంటూ ఐ. ఆర్-8 ను గూర్చి 'టైమ్' పత్రిక యిటీవల 'సైన్సు' అనే శీర్షిక క్రింద యిట్లా వ్రాసింది:


ఎప్పుడూ ఆకలితో అలమటించే ఆసియావారికి యీ ఐ.ఆర్-8 ను గూర్చిన వార్తలు- విందుకుపిల్చే ఆహ్వానపత్రికల్లా ధ్వనించాయి. ఇది పొట్టిదిగా మొండి రకం; వేగంగా పెరిగేరకం, ఎక్కడైనా సరే యిబ్బడిగా మామూలు వరిరకాల కన్నా రెండింతలుగా పండేరకం. 'పీటా' (Peta) అనే మామూలు పొడవైన వరి రకంతో డీ-జియో-వూ-జెన్ అనే పురాతన చైనా వరిరకంతో సంకరం చేసి అద్భుతమైనదిగా సృష్టింపబడినదే యీ ఐ. ఆర్-8 వరి రకం.

తెగుళ్ళను, దోమలను, పిడలను బాగా తట్టుకుంటూ ఏపుగా పెరిగేరకంగా వ్యాప్తిలోకొచ్చి నైట్రోజన్ ఎరువుల్ని బాగా దండి వేయవల్సివచ్చింది. అయితే పట్టు మిల్లులో వేస్తే విరుగుడుఅవుతూ వచ్చింది. గిన్నెలో అన్నం ముద్దగా కల్పుకునేదానికి అలవాటు పడ్డ ఆసియన్లకు యీ ఐ. ఆర్-8 అన్నం కాస్త పిండిపిండిగా, ఎండుగా వుండేదం పిర్యాదులు వినవచ్చాయి. ఇండోనేషియన్లు అన్నారుకదా - ఈ ఐ. ఆర్- 8 దంట్లు కోసేదానికి చేతికి సరిగా అరవని కొడవళ్లతో కోయవల్సివచ్చిందని, అట్లా అంత పెద్ద కొడవళ్లతో కోయడం-వరి ధాన్య దేవత కోపకారణంగా భావిస్తుందని పిర్యాదులు చేయడం ప్రారంభించారు.

ఫిలిప్పైన్సు వరి పరిశోధనాలయంలో శాస్త్రవేత్తలు ఈ పిర్యాదులన్నిటినీ దృష్టిలో

—తరువాత 8 వ పేజీలో


పురుషుల్లారా!
5 పైసలతోనే మీ కుటుంబాన్ని పరిమితం చేసుకునే శక్తి మీకు లభిస్తుంది.




28 ఏండ్లలో భారతదేశ జనాభా రెండింతలవుతుంది. కాని వనరులు రెండింతలు కావు. అనగా ప్రతి ఒక్కరూ తక్కువ వసతులు పొందుతారు. తక్కువ స్థలము, తక్కువ విద్య, తక్కువ బట్టలు, తక్కువ ఆహారము. కుటుంబ నియంత్రణ అవలంబించినట్లయితే, పిల్లలను పరిమితం చేసుకున్నట్లయితే ఈ పరిస్థితి రాకుండా చూడవచ్చును.

ఇక్కడే మీ బాధ్యత వుంది.

ఇప్పుడే అవలంబించండి. మీ కుటుంబాన్ని పరిమితం చేసుకోండి. జన్మను నిరోధించే శక్తి ఇప్పుడు మీ చేతుల్లో వుంది.

కుటుంబ నియంత్రణకు

**నిరోధ్ వాడండి**

ప్రస్తుతం ఈ క్రింది జిల్లాలలో లభిస్తున్నవి:
ఆంధ్ర ప్రదేశ్ : నెల్లూరు, చిత్తూరు.
మద్రాసు : సౌత్ ఆర్కాట్, నార్తు ఆర్కాటు, సేలం.

పురుషులు ఉపయోగించే అత్యుత్తమమైన రబ్బరు తొడుగులు
**15 పైసలకు 3**
**5 పైసలకు 1**
ప్రభుత్వ సబ్సిడీద్వారా చాలా తక్కువ ధరలకు లభిస్తున్నాయి

davp 68/312

